


# మల్లె పందిరి

విడుస్తూ విడుస్తూన్న మల్లె మొగ్గలో ఒక్క కన్నీటి చుక్క పడింది.

మొగ్గవంగి బరువుదించుకుంది. నవ్వుతూ తిరిగి మామూలు స్థితికి వచ్చింది.

సుశీల కొనగోటితో ఎడమ కనుకొలికిలోని బాష్ప బిందువును ఊడ్చి విసిరేసింది.

ఆ మల్లె పందిరి విడిచి పెట్టాలంటే సుబ్బారావుకు ఎందుకో అంత విచారం? సుశీలకు మాత్రం ఎందుకంత మమకారం?

---

ఇంకా గాలి చల్లబడలేదు.

అయినా ఇప్పటికి కాస్తంత గాలి తిరిగింది.

నూతిపళ్ళెం దగ్గర తులసికోట వారగా మడత మంచంమీద పడుకొన్న సుబ్బారావు ఒక్కసారిగా లేచి కూర్చున్నాడు.

గాలి మరొక్క విసురు విసిరింది.

మంచానికి రెండు బారల ఎత్తులో ఉన్న మల్లి పందిరి మీద నుండి వచ్చిన గాలి అంతా సుబ్బారావును చుట్టుముట్టింది.

నెమ్మది నెమ్మదిగా గాలికి ప్రాణం వచ్చి కదలడం మొదలుపెట్టింది. పొరలు పొరలుగా సుబ్బారావు చుట్టూ మల్లెల వాసనలు గుమ్ముమంటూ తిరుగుతున్నాయి.

"అప్పుడే మల్లి పూసేసిందే."

లోపల అనుకోవలసినమాట పైకే అనేశాడు.

వంటింట్లో పని పూర్తి చేసుకుని, చీర మార్చుకుని, బొట్టు దిద్దుకుని, సాయంత్రం గుచ్చి తులసికోటమీద ఉంచిన మల్లెమొగ్గలదండ జడలో పెట్టుకుంటూ వచ్చే సుశీల, భర్త మాటలు విని—

"వారం రోజుల్లో సంవత్సరాది వస్తుంటేమల్లి మొగ్గ తొడక్కుండా ఉంటుందా ?" అంటూవచ్చి మంచంవార పేము కుర్చీలో కూర్చుంది.

"అవును" గంభీరంగా ఒత్తి పలికాడు.

"ఏమిటో .... ఆ అవును .... రసాస్వాదనలో ఉన్నట్టున్నారు" అంది వినిపించని నవ్వుతో.

"అవును" అన్నాడు యథాపూర్వం.

"అవును" ఈసారి వినిపించే నవ్వు నవ్వింది.

"నువ్వు నవ్వుతున్నావు కదూ. చూశావా చమత్కారం! నే నెంతో గంభీరంగా మాట్లాడుతూంటే నీకు నవ్వు వస్తోంది. నువ్వు నవ్వాలనుకుని నేను మాట్లాడినప్పుడు నీకు కోపం వస్తుంది. వింటున్నావు కదూ ...." అని ఆగి ఆమెవైపు తిరిగాడు.

కుర్చీలో కాలుమీద కాలుంచుకొని తమలపాకుల ఈనెలు తీస్తూ నవ్వుతూన్న సుశీల పీఠమూర్తి చూసి చిత్రంగా నవ్వి నాలుకతో పెదవులు తుడుచుకుని వెనక్కు వాలింది.

"ఏం, అంత కులాసాగా ఉన్నావ్ ?" అని ప్రశ్నించి నవ్వుతూ లేచాడు.

"కులాసా కాకపోతే వాకొచ్చిన లోటేమిటి ?" తలతోపాటు చూపులున్నూ వయ్యారంగా తిరిగాయి.

అటువంటి భంగిమలు సుశీల చాలా ఆనందంలో ఉన్నప్పుడు కాని ప్రదర్శించదు. ఆ సమయంలో సుబ్బారావు ఆమెను దగ్గర[...]

హత్తుకుని తన్ను తొక్కటే సు[...]

రాగరంజితారుణాధరాలమీద కా[...]

పదేవి. సుశీల కిలకిల నవ్వు[...]

ఎదురుగా ఉంచేది. సుబ్బారావు ఎరుపు నలుపు పెదవులలో[...]

బొమ్మలు వేసేవాడు.

సుశీలకు కోపం వచ్చేది.

సుబ్బారావుకూ వచ్చేది

సుశీల వాకిట్లోకి వచ్చేసి[...]

కునేది. సుబ్బారావు తోడు[...]

గుమ్మందాకా వెళ్ళి నిలబడేవ[...]

"కోపమే కాబోలు [...]

"తాపం కాబోలు పిన్నిగా[...]

"ఏమిటా వరసా ?"

"బాబుగారి భార్య పిన్ని[...]

అని బుగ్గమీద చిటికవేసేవా[...]

ఈ సన్నివేశం మరొకప్పు[...]

యంగా సాగేది. కల్పితేదత[...]

రోజు ఖేదత్వాలూ సంభ[...]

రించేది.

ఈ నాడు సుబ్బారా[...]

అటువంటి కలహనాటికా [...]

హణకు సిద్ధంగా లేడు.

ఒక్క క్షణం తటప[...]

యించాడు.

సుశీల మామూలు క[...]

ఆశిస్తున్నది, అనిసుబ్బారా[...]

తెలుసు.

కాని ఈక్షణంలో ఆ [...]

రక్తి కట్టించలేదు.

రంగస్థలం, వాతావ[...]

ం, నాయిక అన్నీ సిద్ధంగా[...]



# కుమారి కల్యాణి



• తీసుకొని గాఢంగా
్దదేవాడు. రాంబాబు
ుకరేఖలు స్ఫుటంగా
గా వెళ్ళి అద్దం తెచ్చి
కొపించవ్వేది. అ
ఆమె బుగ్గమీద

ం.
పడక కుర్చీలో పడు
ాడుక్కొని పిధి
డు
గారికి"
కి"

రు ... అదీ వరస."
ు
ు మరికొంత రమణీ
త్తూ, కథా కేదంలాగ
ా కేదం పెళ్ళాళ్ళ

ఉన్నాయి. అంతేకాదు సుఖంగా ఉన్నాయి. అయినా నాయకుని మనస్థితి తద్భిన్నంగా ఉంది.

రెండడుగులు వేసిమళ్ళ వంటింటిదగ్గరకు పోయి నిలబడి ఆకాశంలో నక్షత్రాల్లా వందిరి మీద మెరిసే మొగ్గలు చూస్తూ వెనుదిరిగి—

"సుశీలా" గంభీరంగా పిలిచాడు.

గొంతులో గాంభీర్యం ఉన్నా దానిలో పౌరుషమూ, కాఠిన్యమూ లేవు. సౌమ్యతతో గాఢ్యతను పోల్చుకున్నది.

క్షణకాలం తటపటాయించింది

కొద్దిగా బెదిరిం దామె హృదయం.

లేచి నిలబడింది కాని, అడుగు ముందుకు వెయ్య లేకపోయింది

ఆ పిలుపు విచిత్రంగా వినపడింది.

ఎనిమిదేళ్ళ కాపురంలో అటువంటి పిలు పామె వినలేదు.

నెమ్మదిగా పలుకరించడం ఎరుగును లాలించడం అనుభవించింది; చిరాకు పడడమూ సహించింది. కోపగించి పరుషంగా పలకడమూ ఓర్చుకుంది కానీ ....

కాని ...

ఈవిధమైన స్వరం ఆమె వినలేదు.

ఊగిసలాడిపోయింది.

కుర్చీనాన విప్పు వచ్చేమంచమీద నిద్రపోయే పిల్లకు వంటినిండా బట్ట కప్పి, తలగడా సరిచేసి, పైట నిండుగా కప్పుకొంటూ వచ్చి భర్తనార ని ఐడింది

"బహుశా ...." అని ఆగి మళ్ళీవందిరి పైకి తిరిగాడు.

ఆతురతతో భర్తనే చూస్తున్నది సుశీల.

రెండు క్షణాలు ఉచ్ఛ్వాసనిశ్వాసాలే నడిచాయి. సుశీలకు కుతూహలం, దాన్ని తరుముతూ భయం ఎక్కువవుతున్నాయి, అత నామెవైపు తిరిగి రెండుభుజాలూ పట్టుకు దగ్గరగా తీసుకున్నాడు. ఆమె ఎదురుచూపులు చూస్తున్నది.

వెన్నెలే అయినా అతని కళ్ళలో తడి ఆమెకు కనిపించడంలేదు.

"బహుశా ...." మళ్ళీ అని వెనుదిరిగి అడుగు వేశాడు

ఈసారి సుశీల కొంత ధైర్యంతో అతని భుజం పట్టి తన వైపుకు త్రిప్పుకుని నిలబెట్టింది

"బహుశా మన కీ మల్లెవందిరి దూరం కావచ్చు."



"ఏవిటి మీ రనేది ?" ఎంత గంభీరంగా అన్నదో అంత బెదురు ఆమెలో ఉన్నది.

"అవును నీతో చెప్పలేదు ఇన్నాళ్లూ ...."

"ఏవిఁటి ?"

"చెపుతున్నా .... "

"ఇలా నూతి పళ్లెం మీద కూర్చుందాం రండి."

"కూర్చుందాం .... ఉండు .... నే చెప్పేది ధైర్యంగా విను. నేను పైకి ఎంత నిబ్బరంగా ఉంటానో లోపల అంతకంతా భయపడుతూ ఉంటానని . . . "

"ఎందుకు ?"

"అదే చెపుతున్నాను .... మనం ఈ వూరు వదల వలసి వస్తుంది. అందుకు భయం లేదు"

"అసలు విషయం చెప్పడంలేదు మీరు."

"ఈ మల్లిని విడిచిపెట్టలేను నేను నిన్నూ, నన్నూ కలిపిన మల్లి ఇది .... "

"మీ కేమన్నా మతి పోయిందా అసలు విషయం చెప్పండీ"

"విషయాని కేముంది నా ఉద్యోగం పోవచ్చు"

"ఆఁ .... "

"అవును. సుశీలా .... పోవచ్చు"

"ఎందుకని."

"అధికారుల ఆగ్రహకారణాలు అనుచరులకు తెలియనవసరం లేదంటారు."

"అన్యాయంగా తీసేస్తారా ? మూడేళ్లనుంచి కాలేజీలో వీరంటే పడనివాళ్లు లేరే"

"అందుకనే .... "

"ఉత్తిదీ .... మీ రేదో నన్నాడిస్తున్నారు"

"కాదు సుశీలా నువ్వింకా అమాయకత్వం లోనే ఉన్నావు, నల్లటి పాలూ, తెల్లటి నీళ్లూ ఉంటాయి చిన్నా."

"ఉండనివ్వండి అసలు మీ కా అనుమానం ఎందుకు కలిగింది. సెక్రటరీగారి ఆ మ్మా యి ంత నిన్న వచ్చి నాతో గంటన్నర మాట్లాడింది. ...మానం మీ ఘనతను పొగడడమే. వాళ్ల నాన్న ...కి మీరంటే ఎంతో గౌరవముంది"

"అదే కారణం"

"నా కర్థం కావటంలేదు మీ మాటలు ఉండండి. ...టిపిల్లాడు లేచినట్టున్నాడు. పాలిచ్చి వస్తాను. ... వచ్చి మంచంమీద కూర్చుని మాట్లాడ ...యా ... "

"వస్తున్నా నడు."

"మళ్లీ మల్లెపందిరి దగ్గర కెందుకు. ఆదెక్కడపోదు. నే నున్నన్నినాళ్లూ అదీ ఉంటుంది."

"సుశీ" అని దగ్గరగా లాక్కున్నాడు.

నవ్వుతూ సుశీల పట్టు విదిలించుకు వెళ్లింది. సుబ్బారావు నెమ్మదిగా అడుగుల్లో అడుగులు ...కుంటూ వెళ్లి ఆమె మంచంమీదనే కూర్చు ...ప.

"ఇప్పుడు చెప్పండి అసలు సంగతి."

"చెప్పేదేముంది. ఆకులు దొరికినా లాభంలేదు. ...లు ...పోయాయి."

'ఊరికే భయపెట్టేస్తున్నారు నన్ను. పోనీండి ఉద్యోగం పోతే మరోటి .... "

'అంత తేలిక కాదు సుశీ .... "

'కాకపోతే ఏముందీ .... ఇద్దరం కలిసి ప్రయివేట్లు చెప్పుకుందాం. నా చదువంతా ఎందుకూ పనికిరాకుండా పోతోందికదా."

"నువ్వుకూడా సంపాదిస్తావన్నమాట"

"అవసరమైతే."

"ఆ స్థితి ఏర్పడకుండా చూసుకోలేమూ."

"అన్నిటికీ ఆ పరమేశ్వరుడే ఉన్నాడు."

"అనుకుంటున్నావు. ఏడుకొండలమీద వెంకటేశ్వరుడూ, అన్నవరంలో సత్యనారాయణమూర్తీ, కైలాసంలో పరమశివుడూ వీ రందరికీ మన కష్టాలు తొలగించడం వృత్తికాదు సుశీలా. పైగా ఈ రోజుల్లో దేవుళ్లందరూ మైనర్లు వారికి ప్రభుత్వం గార్డియన్‌షిప్ వహించింది."

"సరేలెండి. ఇప్పు డంత బెదరవలసిన స్థితేమీ లేదు. ఈ రోజున మనం ఎవరింటికో పోయి ఉండవలసిన స్థితిలో లేము. పోనీండి. తీసేస్తే రేపు ఒకటో తారీఖున కదా తీసేస్తారు. అప్పుడు చూసుకుందాం. ఇంకా ఇంట్లో బంగారం ఉంది"

"సుశీ . . . "

"అంత భయపడతా రెందుకు ఆడదానికి— నాకు లేని మమకారం మీ కెందుకు నగలమీద. అయినా ఆ స్థితి వస్తుందనుకోను. పిల్ల పుట్టిన రెండోనాడు ఉద్యోగం వచ్చింది వీడు పుట్టిన మూడోనాడు మీకు సన్మానం జరిగింది కాలేజీలో. నా పిల్లలు అదృష్టవంతులనే నమ్మకం నాకుంది. మనం అదృష్టవంతులం కాకపోతే వాళ్ల కెక్కడి అదృష్టం. ఉద్యోగం గురించి మీరేమీ బాధపడకండి. అవసరమైతే నేనూ చేస్తాను."

"ఉద్యోగమా."

"అవును."

"అనుకున్నంత సులువు కాదు."

"రావడమా."

ఒక వేటగాడు— ఏమయ్యా!
నీవిల్లు బాణాలు చాలా పురాతనమైన సరకులా ఉందే!
రెండవ వేటగాడు — అవునయ్యా! ఇవి శ్రీరాములవారు ఉపయోగించినవి.
మొ. వే. —అదేమిటయ్యా అలా అంటావు—రాములవారి విల్లు నా దగ్గర ఉంటేను?
రెం. వే. — అయితే ఇది అర్జునుని గాండీవం.
-ఇ. ఆర్. విఠల్ ప్రసాద్ (కర్నూలు)

"కాదు చెయ్యడమే. ఈ రోజుల్లో ఆడదానికి ఉద్యోగం రావడం కష్టంకాదు. చెయ్యడమే."

"సరేలెండి. ఇప్పుడెందుకు ... "

బియ్యంలో బెడ్డ లేరుకుంటూన్నది సుశీల. ఒడిలో కుర్రాడు కొంగుముసుగు తప్పిస్తున్నాడు. ఓ క్షణం వూరుకుని మళ్లీ కప్పుతున్నది. గోడ గడియారం నాలుగు గంటలు కొట్టింది. గంటలు కొడుతున్నప్పుడు కూడా గడియారం తిరగడం మానలేదు. గంటలు కొట్టడం పూర్తి కాగానే ఆగిపోనూ లేదు. తను కాపురానికి వచ్చిన మూడో నెలలో కాబోలు ఆ గడియారం గోడమీద నిలబడింది. అది మొదలుగా అవిచ్ఛిన్నంగా పని చేస్తూనే ఉంది. అప్పుడప్పుడు ఒకటి రెండు నిమిషాలు ముందువెనుకలు నడిచిందేమో కాని సరిగ్గా మంగళవారంనాడు కీ యిస్తే మళ్లీ మంగళవారం వరకూ కీ యివ్వనవసరం లేకుండా నమ్మిన బంటులా పని చేసుకుపోతున్నది.

"గడియారంవంటిదే జీవితం కూడా" అనుకుంది బెడ్డలేరుతూన్న సుశీల.

అన్నట్టు ఈవేళ మంగళవారం కాదూ ప్రొద్దుటే కీ యివ్వకపోయినా గడియారం పనిచేస్తూనే ఉందే —ఆమె కీ వూహతో ఆశ్చర్యం కలిగింది

మనిషి చేసిన యంత్రమే కీ లేకపోయినా పని చేస్తున్నదే, మనిషి తిండిలేకపోతే చచ్చిపోతాడా — అనుకుంది.

ఏమిటి మంగళవారప్పూటా ఈ పాడు ఊహలు.

అసలు తిండిలేని స్థితి ఎందుకు వస్తుందీ ....

అయినా ఆయనను ఉద్యోగంలోంచి తీసేస్తే ఏమిటీ తరువాయి గతి—

ఈ ఆలోచన వచ్చేసరికి ఆమెగుండె చె ది రి పోయింది.

మనస్సు గిలగిలలాడింది.

పిల్లాడు నిద్రపోయినట్టున్నాడు, కప్పిన ముసుగు తియ్యడంలేదు. రెం డు మూడు నిమిషాలవరకు ఆమెకు తెలీనే లేదు.

నెమ్మదిగా లేచి పిల్లవాణ్ణి ఉయ్యాలలో పడుకోబెట్టి, చిన్న గుడ్డ కప్పి, బియ్యంచేట వంటింటి గుమ్మందగ్గర ఉంచి, వచ్చి గడియారానికి కీ యిచ్చి వీధి గుమ్మంవైపు అడుగులు వేసింది.

రోడ్డుమీద కాలేజీకుర్రాళ్ళ కాబోలు ఏవో నినాదాలు చేసుకుంటూ పోతున్నారు.

కొంచెం శ్రద్ధగా వింది.

ఆమెకు అర్థమైంది.

అలానే నిలబడిపోయింది-గడప కవతల వో కాలూ ఇవతల వోకాలూ ఉంచి ద్వారబంధానికి జేరబడి.

ఆమె కన్నులు చెమరించాయి.

గాలి తిరిగి దొడ్డివైపు నుంచి గుమ్ముమంటూ మల్లెలవాసన వచ్చేవరకూ ఆమెకు మనసు మనసులో లేదు.

ఒక్కసారి తల త్రిప్పింది.

మల్లెపందిరి ఆకులూ, మొగ్గలూ వూగుతూ పిలుస్తూన్నట్టనిపించింది. అడుగు లోపల పెట్టి ఆలోచనాశూన్యమైన మనస్సుతో అలవాటుగా తలుపులు మూసి నెమ్మదిగా మల్లెపందిరి దగ్గరకు నడిచింది.

విడుస్తూ విడుస్తూన్న మొగ్గలో ఒక్క కన్నీటి చుక్క పడింది

మొగ్గ వంగి బరువు దించుకుని నవ్వుతూ మామూలుస్థితికి వచ్చింది

సుశీల కొనగోటితో ఎడమ కను కొలికిలోని బాష్పబిందువును వూడ్చి విసిరింది.

* * *

"ఎంచక్కా ఎన్ని పువ్వులు పూసేసిందో. ఏమే లక్ష్మీ ఈవేళ పువ్వులన్నీ నేనే కోస్తాను. నా జడకు సరిపడినన్ని పువ్వులు పెట్టుకుని మిగిలితే నీ కిస్తాను" అంది లక్ష్మితో సుశీల.

"వో తాయిలంగారేమో వాళ్ల నాన్నగారు వెయ్యి మల్లిమొగ్గలు తెచ్చినా పెట్టుకోకుండా మా యింటో మల్లిమొగ్గలన్నీ పట్టుకుపోతారట. ఈవేళ పందిరి మీద మల్లిమొగ్గలు పట్టుకుపోతారట. రేపే మల్లి మొగ్గలాంటి మా అన్నయ్యనే పట్టుకుపోతారట" అని పకపక నవ్వింది లక్ష్మి.

"ఫోవే .... అస్తమానం అదే వేళాకోళమా."

విషజ్వరంతో తండ్రి మంచం మీదనుండి లేవలేని స్థితిలో ఉన్నాడు. అతడు బార్లీ, పాలు తాగిన వస్తువులను సలసల మరుగుతున్న వేణ్ణీళ్లలో ముంచితీస్తూంది తల్లి.

అబ్బాయి: (అయిదేళ్ళవాడు) అవెందుకమ్మా, అలా వేణ్ణీళ్ళలో ముంచి తీస్తున్నావ్?

తల్లి: మీ నాన్నకు విషజ్వరంగా. ఆయనలో వుండే విష క్రిములు ఆయన అంటుచేసిన వస్తువుల మీదకు ప్రాకుతాయి. అవి సరిగ్గా శుభ్రం చేయకపోతే మనలో కూడా ప్రవేశిస్తాయి. అందుచేత ఆ వస్తువులు సలసల మరుగుతున్న నీళ్ళలో ముంచితీస్తే ఆ క్రిములు చచ్చి వూరుకుంటాయి.

అబ్బాయి: అయితే మరి నాన్ననే ఏకంగా మరుగుతున్న నీళ్ళలో ముంచివేస్తే అన్ని క్రిములా ఒకేసారి చస్తాయిగా?

—డి. వి. రమణమూర్తి (కలకత్తా-43)

"కాకపోతే ఏమిటే .... ఇప్పటికి నాలుగు రోజులనుంచీ వచ్చి మల్లిమొగ్గలు కోసుకెళ్లవే అంటే గడపదాటి రానిదానివి—ఈవేళ అన్నయ్య వస్తున్నాడని తెలిసి వాడు వచ్చేదాకా ఎలాగో కాలక్షేపం చెయ్యాలని ...." అంటూండగా ఆటే వచ్చిన తల్లివంక తిరిగి—

"అమ్మా చూశావే నీ కోడలు. అప్పుడే ఈ మల్లిపందిరి తన దంటూన్నదీ" అని కోపాన్ని అభినయించింది లక్ష్మి.

"పోనీలేవమ్మా. అన్నయ్యకు మల్లిమొగ్గ లిష్టం కదా" అని నవ్వుతూ వెళ్లిపోయిం దావిడ.

"అత్తగారినికూడా బుట్టలో పెట్టేశావే అప్పుడే .... సరే కోసుకో" అని కనకాంబరం వైపు నడిచింది లక్ష్మి.

సుశీల ఏదో పాడుకుంటూ మల్లిమొగ్గలు కోస్తూన్నది.

ఆకు అలికిడయితే అతను వస్తున్నాడేమో అని తిరిగి చూడడం—నిరాశ పడడం.

విగెసుత్తి చూడడం మానేసి కోస్తూనే ఉన్నది.

* * *

"ఏమే మీ అన్నయ్య నా గురించి ఏం చెబుతూంటాడే" అని కొంచెం లక్ష్మి దగ్గరగా నడిచి అడిగేవేళకు సుబ్బారావు ఆమె వెనకాల ఉన్న విషయం ఆమెకు తెలీదు.

లక్ష్మి అన్నగారిని చూసి నవ్వబోయి వెను దిరిగి—

"నీలాంటి పిల్లను పెళ్లి చేసుకోడట" అంది.

"ఫోవే .... అస్తమానం పెళ్లి పెళ్లి ...." అని చిరాగ్గా వెనుదిరగడంలో సుబ్బారావు గుండెలకు ఆమె తల అతుక్కుపోయింది.

సుబ్బారావు ఉలిక్కిపడ్డవాడిలా ఆమెను దగ్గరగా తీసుకుని వదిలేశాడు.

సిగ్గుతో ములిగిపోయి తల యెత్తలేక కదలలేక క్షణం నిలబడి వెనుదిరిగి లక్ష్మి చూడనందుకు సంతోషించి మల్లిపందిరివారకు నడిచేసింది.

లక్ష్మి వెనుదిరగకుండానే—

"కోసుకోవడం అయితే ఇంక వెళ్లవచ్చు వదిన గారు" అని పొంగి వచ్చే నవ్వు నాపుకొందుకు పైట కొండువా ఉండచుట్టి నోట్లో కుక్కుకుంది.

"చెప్పక్కర్లేదు" సుబ్బారావువైపు దోరగా చూసి కోపంగా జవాబిచ్చింది లక్ష్మి.

"సరే" అని వెనుదిరిగి—

"అరెరే, అన్నయ్య వచ్చేశాడే .... వదినగారూ ... కాస్తంత కాళ్లు కడుక్కునేందుకు నీళ్ళు, మంచి నీళ్లూ, పడక కుర్చీ, విసనకర్ర ...." అని నవ్వేసింది.

అన్నీ చెయ్యాలనే అనిపించింది సుశీలకు—

కానీ —

"కావలిస్తే నువ్వు చేసుకో నే వెడుతున్నా" అంటూ తుర్రుమంది సుశీల.

* * *

నాన్నగారు ఆవూరు ఉద్యోగానికి వచ్చినప్పుడే ఆ ఇంట్లో దిగారు. అప్పటికి తనకు అయిదో ఏడు. అక్షరాభ్యాసం అయింది లగాయతు ఎదురింట్లో ఉన్న రాఘవయ్యగారిదగ్గరే చదువు. లక్ష్మి తన ఈడుది. రాఘవయ్యగారు సుమతీ శతకం, వేమన శతకం, దాశరథీ శతకం చదివిస్తూ




మెడ పట్టిందా?



అమృతాంజనము

కొంచెం రాయండి



వెంటనే గుణం కనిపిస్తుంది

మీకు అమృతాంజనము ఎప్పుడు కావలసివస్తుందో మీకే తెలియదు. ఇంట్లో ఎప్పుడూ ఒక బుడ్డిని ఉంచండి. ఎంతైనా నమ్మకమైనది.



అమృతాంజన్ లిమిటెడ్

14/15, లజ్ చర్చి రోడ్డు, మద్రాసు-4


బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ



నారసింహ లేహ్యం

బంగారుతో చేరినది. మేహము, నీర్సాకత, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 20 ఏబ్బరు 3-8-0 పోస్టేజి రు. 1-1-0

పి. సి. ఎ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.






సుఖజీవిత సేవ

భారతి "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మెల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన, మేహ, కుష్ఠరోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలను పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహ నివారణ మాత్ర, లేహ్యము.


డా॥ కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

6/22, మేల్ మాయిల్ (P. O.) (N A. Dt.) S. India.

PAKCO పాక్కో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు, ఆంధ్ర, కర్నాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు:

Grams: LAMP K. S. SHIVJI & CO, (Estd 1903)
Phone: 3617 పోస్టుబాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

సిద్ధమకరధ్వజము.

నీరసములు తగ్గి పటుత్వము, తనపుష్టి, బలము కలుగజేయును.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు.

ఆలమూరు పోస్టు, ★ తూర్పుగోదావరి జిల్లా.

ఏజెన్సి 1-2, రతన్ బజారు, మద్రాసు-3


# మల్లెపందిరి

పెద్దబాలశిక్ష పూర్తిచేశారు. సంస్కృతం చెప్పమని నాన్న పట్టుపట్టారు. కానీ, రాఘవయ్యగారు అది ఈ రోజుల్లో అనవసరమని తనకూ, లక్ష్మికీ ఇంగ్లీషు చెప్పమని పెద్దకొడుకును నియమించారు. అప్పటికి సుబ్బారావు స్కూల్ ఫైనల్లోకి వస్తున్నాడు. చదువుతో ప్రారంభమైంది చనువు. అప్పట్నుంచీ నాన్నగారు అన్నీ సుబ్బారావు నడిగి చేసేవారు తన విషయంలో.

అలా పెరుగుతూండగా—

మల్లిపందిరి దగ్గర మొదటిసారి ఆ సంఘటన జరిగింది. అందుకే ఆయనకు మల్లి మీద అంత మమకారం.

*   *   *

ఆ స్పర్శ ఈనాడు—ఇద్దరు పిల్లల తల్లి అయాక తలుచుకున్నా పులకింపజేస్తున్నది.

ఒకే ఒక్క మొగ్గ కోసి తలలో తురుముకున్నది.

కన్నులు ఒత్తుకున్నది.

ఈ వూరు ఉద్యోగానికి వచ్చేటప్పుడు ఆ మల్లి అంటు తొక్కించి తీసుకొచ్చారు. ఇక్కడి కొచ్చినప్పట్నుంచీ అది ప్రతి వసంతాన్నీ ఆ వసంతంగానే అందించి పులకరింపజేస్తున్నది.

ఈనాడు ....

ఉద్యోగం లేకపోతే ఈ ఇంట్లో ఉండనివ్వరు.

ఉద్యోగం లేనప్పుడు ఈ వూళ్లో మాత్రం దేనికి

నిజమే! ఎప్పట్నుంచో ఆమెకు కోరికగా ఉన్నది—రామారావుగారి వూరు పోయి వారి పాపనూ, దాని తమ్ముణ్ణీ చూడాలని ఆయన, ఆవిడ కూడా వచ్చి రెండురోజు లుండి వెడుతూ స్వాగతపత్రం ఇచ్చి వెళ్లారు—వచ్చి నెలరోజు లుండమని.

రేప తెల్లవారు బయలుదేరి అక్కడికి పోవడమే మంచిది. ఆయన వంటి స్నేహితు డెవడో దగ్గర లేకపోతే ఇప్పు డీయన మరీ జారిపోతారు—అనుకుంటూ వాకిట్లోకి వచ్చేసరికి రామారావుగారే గుమ్మంలో ప్రత్యక్షమయ్యారు. ఆ వెనకాలే సుబ్బారావూ ఉన్నాడు.

సుశీల [illegible]చకా లోపలకు వెళ్లి పూజామందిరంలోని దేవీవిగ్రహానికి నమస్కరించి, నవ్వుతూ మంచినీళ్ల గ్లాసులతో వాకిట్లోకి వచ్చి అందిస్తూ—

"అంతా కులాసాయేనాండీ" అంది పైట చెంగు నిండా కప్పుకు నిలబడి.

"కులాసాయేనమ్మా. వీడు చేసిన పని చూశావా. ఏదో ఇబ్బంది పడుతున్నాడని ఇక్కడ ఉద్యోగమిప్పిస్తే దానికి కాస్తా రాజీనామా ఇచ్చాడు" అని నవ్వి మంచినీళ్లు తాగి—

"సరేలే. నువ్విపూట నాకు కూడా వంట చెయ్యి. రేపు ఉదయం బండిలో వీడూ, నేనూ వెడతాం. మా కాలేజీలోనే వీడికి .... " అన్నాడు, గడప దాటుతూ.

సుశీల మరోమాటు మనసులోనే నమస్కరించింది కులదేవతకు. ★